


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 09 నవంబర్ 2025 పేజీలు 04


## జనావాసాలలో పందుల సంచారాన్ని నియంత్రించాలి

### - ఐటిడిఏపిఓ. యువరాజ్ మర్మాట్

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** జనావాసాలలో పందుల సంచారాన్ని నియంత్రించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు శనివారం రోజున ఉట్నూర్ పరిధిలోని పలు ప్రాంతాలలో పందులను పట్టుకుని అటవీ ప్రాంతానికి తరలించారు. ప్రజల సంక్షేమం, వ్యవసాయ పంట సాగును కాపాడేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాజెక్టు అధికారి తెలిపారు. వ్యవసాయ పంట సాగును పందుల దాడి నుండి రక్షించడంతో పాటు పందుల కారణంగా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే చర్యలలో భాగంగా పందులను అటవీశాఖ సిబ్బంది సమన్వయంతో పట్టుకొని అటవీ ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు.



### జిల్లాలో స్వచ్ఛత, నీటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణపై

# ప్రజల్లో అవగాహన



### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో స్వచ్ఛత, నీటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపునకు నవంబర్ 13, 14 తేదీల్లో విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ ద్వారా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 13న మండలాల పరిధిలో ఎంపిక చేసిన పంచాయతీల్లో "మన ఊరు - మన నీరు" కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత, గ్రామస్తులతో అవగాహన ర్యాలీలు ఏర్పాటు చేసి, నీటి సంరక్షణపై ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించాలని సూచించారు. అనంతరం పాఠశాలల్లో స్పీచ్‌లు, డిబేట్‌ల ద్వారా నీటి ప్రాముఖ్యత, పొదుపు చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాఠశాలలు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో వర్షపు నీటి నిల్వలు, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. నవంబర్ 14న అన్ని పాఠశాల కాంప్లెక్సుల్లో "ఆరోగ్య జాతర" నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులతో స్కిట్స్, పాటలు, నృత్యాలు నిర్వహించి ఆరోగ్యంపై సందేశాలు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా అన్ని పాఠశాలల్లో న్యూట్రి గార్డెన్స్ (పోషక తోటలు)ను ఈజీఎస్ కింద ప్రారంభించాలని ఆదేశించారు. స్పెషల్ క్యాంపెయిన్ 5.0లో భాగంగా ప్రతి పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి, పాడైన వస్తువులను ఉపయోగించదగినవి, మరమ్మతు చేయదగినవి, వాడలేనివిగా మూడు రకాలుగా వర్గీకరించాలని కలెక్టర్ సూచించారు. వినియోగం లేని సామగ్రి, స్క్రాప్‌ను గ్రామపంచాయతీకి అప్పగించాలని ఆదేశించారు. పాఠశాలలు, గ్రామాలు పరిశుభ్రత, నీటి సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణలో ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమాల అమలులో డిఆర్డిఏ, విద్యాశాఖ, పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఇబ్బందికరంగా కోసుపటేల్‌గూడ బీటీ రోడ్డు



### - రాకపోకలకు ఇబ్బందులు

### - యువత శ్రమదానంతో ముందుకు

**సిరికొండ, నవంబర్ 8 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలం కోసుపటేల్‌గూడలో బీటీ రోడ్డు పనులు సంవత్సరాలుగా నిర్లక్ష్యంగా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో రోడ్డు గుంతలతో నిండిపోయి, వాహన రాకపోకలు సవాలుగా మారాయి. ప్రతి రోజూ వ్యవసాయ పనులకో, ఉద్యోగాలకో, పాఠశాలలకో వెళ్ళే వారు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పెద్దల నేతృత్వంలో స్థానిక యువకులు శనివారం



స్వచ్ఛంద శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. రోడ్డు దెబ్బతిన్న భాగాలను సరిచేయడానికి వారు ముందుకు వచ్చారు. అధికారులు పలు మార్లు హామీలు ఇచ్చినా, పనులు పూర్తి కాలేదని, ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడడం కంటే తామే చేసుకోవడం మేలని మేమే ముందుకు వచ్చి సరిచేస్తున్నామని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు అధికారులను పిలిచి రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, బీటీ రోడ్డు పనులను యథావిధిగా ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, ఇస్రు, జనార్ధన్, రమేష్, సాగర్, ఆత్మారాం, మహేష్, పాండు, మారుతి, శంకర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

### యాజమాన్య మొండి వైఖరిని నిరసిస్తూ

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

**మందమర్రి, నవంబర్ 8, సూర్య మేజర్ న్యూస్.**

కార్మికుల సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ, యాజమాన్య మొండి వైఖరికి నిరసనగా గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.




సింగరేణి వ్యాప్త ఆందోళనలో భాగంగా శనివారం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్ కు అందజేశారు.

మిగితా. 2లో

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**బేల, నవంబర్ 8, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫైజుల్లా ఖాన్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విలాస్ పటేల్, మాజీ



జడ్పీటీసీ రాందాస్ నాక్లే, వామన్ వాన్కడె, సంజయ్ గుండావర్, శంకర్ బొక్రె, మాడవి చంద్రకాంత్, ఘన్ శ్యామ్, అవినాష్ గోడే, కన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.

## తపాలాపూర్ అడవిలో చెట్ల నరికివేత

**జన్నారం, నవంబర్ 08, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం అటవీ డివిజన్ తాళ్లపేట రేంజ్ తపాలాపూర్ అడవిలో శుక్రవారం అర్ధరాత్రి మల్యాలకు చెందిన గిరిజనులు విచ్చలవిడిగా చెట్లను నరికి వేశారు. చిన్న పెద్ద చెట్లు కలిసి సుమారు వందకు పైగా ఉన్నట్లు అంచనా. అటవీ ప్రాంతంలో కొన్ని సంవత్సరాలుగా జీవిస్తున్న తమను బయట ప్రపంచానికి పంపిస్తామని చెప్పి ఇప్పటికీ పంపించకపోవడం పట్ల ఇదే మండలంలో నివాసం ఏర్పాటు చేసుకోవడానికి తపాలాపూర్ ప్రాంతాన్ని ఎంచుకోని ఈ నరికివేతకు మల్యాల గిరిజనులు పాల్పడినట్లు సమాచారం. విచ్చలవిడిగా నరుకుతున్నట్లు సమాచారం అందుకున్న అటవీ అధికారులు అదే రోజు రాత్రి ఆ ప్రాంతానికి వెళ్లి వారికి నచ్చజెప్పి నరికివేతలు ఆపివేశారు. శనివారం ఉదయం మల్యాల గ్రామానికి ఎఫ్డిఓ రామ్మోహన్, తాళ్ళపేట రేంజ్ ఆఫీసర్ సుష్మారావు ఇతర అధికారులు వెళ్లి గిరిజనులతో మాట్లాడారు. ఏ సమస్య ఉన్న సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ నరికివేతకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, దీంతో ఇబ్బంది పడవలసి వస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎఫ్డిఓ రామ్మోహన్ తెలిపారు. అనంతరం గిరిజనులు నరికి వేసిన ప్రాంతాన్ని సాయంత్రం మంచిర్యాల డిఎఫ్ వో శివ్ ఆసీస్ సింగ్, ఎఫ్డిఓ రామ్మోహన్, తాళ్ళపేట, ఇంధన్ పల్లి , జన్నారం రేంజ్ ఆఫీసర్లు సుష్మారావు, లక్ష్మీనారాయణ, మమత, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు ఉన్నారు.



# ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సు

**తానూర్,నవంబర్ 08,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలం మసల్గ తాండా గ్రామంలో ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో ఆరోగ్య దేవత భగవాన్ ధన్వంతరి,ఆరోగ్య అవగాహన సదస్సు ఏర్పాటులో భాగంగా ధన్వంతరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య భారతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ పెరిగిపోతున్న వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు శారీరక వ్యాయామం,సంతులిత ఆహారం,మంచినీరు తీసుకోవాలని సూచించారు. అనంతరం గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి తాగునీటి టిడిఎస్ పరీక్ష నిర్వహించారు. అంతేకాకుండా ఔషధ మొక్కలైన రణపాల,కలబంద,తిప్పతీగలను



ఇంటింటికి పంపిణీ చేశారు. పెరిగిపోతున్న గుండెపోటు మరణాలను దృష్టిలో ఉంచుకొని గ్రామస్తులకు సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ చంద్రకాంత్,గణేష్,సూర్యకాంత్,గ్రామమాజీ సర్పంచ్జాదవ్,గ్రామపెద్దలుశ్యామ్‌రావు నాయక్, గురుకృపా కళాశాల ప్రిన్సిపల్ సాయినాథ్,అధ్యాపకులు,విద్యార్థులు ఉన్నారు.

## నిర్మల్ లో ఘనంగా పుస్తకావిష్కరణ

**నిర్మల్,నవంబర్ 08,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కలం స్నేహం సంగీత సాహిత్య సామాజిక సేవాసంస్థ అధ్యక్షురాలు,ఉపాధ్యాయిని దేవి ప్రియ రచించిన"నా మౌన కవనాక్షరాలు"అనే కవితా సంపుటిని ఆదర్శనగర్ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో ప్రముఖుల చేతి మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ




కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుమ్మల దేవరావు,కడారి దశరథ్,కొండూరు పోతన్న,రాజారావు హాజరయ్యారు. ప్రముఖ కవి తుమ్మల దేవరావు పుస్తక సమీక్ష చేశారు. అతిథులు మాట్లాడుతూ కవితా సంపుటి లోని కవితల గురించి చదివి ఆమెను కొనియాడారు. కార్యక్రమంలో పుష్పలత ,లాయర్ నివేదిత, కిరణ్మయి శివరాణి,భైంసా కవులు,కళాకారులు, సాహిత్యాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు
## గోదావరి లో పడి యువకుడి గల్లంతు

**జన్నారం, నవంబర్ 08, సూర్య మేజర్ న్యూస్ :**



శ్రవణ్ కుమార్ (ఫైల్ ఫోటో )

జన్నారం మండలం బాదంపల్లి గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఓ యువకుడు గోదావరిలో పడి గల్లంతైన సంఘటన జన్నారంలో కలకలం రేపింది. మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ (32) నానమ్మ సంవత్సరికం శుక్రవారం ఇంట్లో జరుపుకున్నారు. శనివారం ఉదయం కుటుంబ సభ్యులు గోదావరికి వెళ్లి స్నానమాచరించి ఇంటికి చేరుకున్నారు. కొద్దిసేపటికి గుండ లచ్చన్న రెండవ కుమారుడైన శ్రవణ్ కుమార్ స్నానమాచరించడానికి బైక్ పై గోదావరి కి వెళ్ళాడు. గోదావరిలో స్నానం చేసి ఒడ్డుకు వచ్చిన శ్రవణ్ కుమార్ తన స్వంత ఫోన్లో ఫోటో తీయమని అప్పటికే అక్కడ ఉన్న ఒక వ్యక్తికి ఫోన్ ఇచ్చాడు. ఆ వ్యక్తి ఫోటో తీస్తుండగా బండపై గోదావరిలో పారుతున్న నీరు పక్కన ఉన్న బండపై నిల్చొని ఉన్న శ్రవణ్ ప్రమాదవశాత్తు వెనకాల జారీ పడడంతో నీటిలో కొట్టుకుపోయి గల్లంతయ్యాడు. అక్కడే ఉన్న మరో వ్యక్తి తనను కాపాడడానికి ఎంతో ప్రయత్నం చేసిన ఫలితం దక్కలేదు. సమాచారాన్ని తల్లిదండ్రులకు చేరవేయడంతో హుటాహుటినా గోదావరి ప్రాంతానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్లతో గోదావరిలో గాలించిన శ్రావణ్ కుమార్ దొరకలేదు. సంఘటనా స్థలాన్ని స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష అక్కడికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. గుండ లచ్చన్నకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈ ముగ్గురిలో గల్లంతయిన శ్రవణ్ కుమార్ రెండవ వ్యక్తి. ఇప్పటికీ ఎవరికీ వివాహం కాలేదు.

## ఆర్ఎంపీల సేవలు విస్మరించడం తగదు

### - భైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్

**కుబీర్,నవంబర్ 08,సూర్య మేజర్ న్యూస్**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్సలను నిర్వహిస్తున్న ఆర్ఎంపీల సేవలను ప్రభుత్వం విస్మరించడం తగదని బైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్ అన్నారు, కుబీర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఆర్.ఎం.పి అసోసియేషన్




సమావేశంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సన్మానించిన సందర్భంగా మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో సూచించిన మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ఎంపి పి.ఎం.పి లకు శిక్షణను అందించి గుర్తింపుతో పాటు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో కుబీర్ మండల అధ్యక్షులు గంధం పోశెట్టి, బైంసా మండల అధ్యక్షులు కదం అర్జున్ పటేల్, మాజీ అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులు సుదర్శన్, కార్యదర్శి లక్ష్మణ్, దత్తు సింగ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ముధోల్,08నవంబర్,సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రమైన ముధోల్ లోని కొత్త బస్టాండ్ సమీపంలో తెలంగాణ రాష్ట్ర రెండో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జ న్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జీ రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులుశనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను సంతోషంగా జరుపుకొని స్వీట్లు,



మిఠాయిలను పంచుకొని సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకా రం రైతులకు 2 లక్షల రూపాయల ను మాఫీ చేశారన్నారు. అదేవిదంగా ప్రభుత్వ ఆసుపత్రి పండ్లు ను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలోడైరెక్టర్ పతంగి కిషన్,సీనియర్ నాయకులు కిషన్ పటేల్, ప్రేమ్ నాథ్ రెడ్డి,పతంగి కిషన్,కాలీద్ పటేల్,అజిజ్,లోలం మురళి,యాదవ్,దిగంబర్,ప్రకాష్, భుజంగరావు,అజీజ్ , పల్లె నాగేష్, కాలేవర్ దిగంబర్, జామిల్,నర్సింలు,కార్యకర్తలు తదితరులున్నారు.

### యాజమాన్య మొండి వైఖరిని నిరసిస్తూ

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ సెక్రటరీ అక్బర్ అలీ, బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ లు మాట్లాడుతూ కార్మికుల సొంతింటి కళ సాకారం అమలు చేయాలని, పెర్క్స్ పై విధిస్తున్న ట్యాక్సును కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి యాజమాన్యం భరించాలని, వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి పాత పద్ధతిలో ఇన్వాలిడేషన్ చేయాలని, మెడికల్ ఫిట్ అయి ఉద్యోగం కొరకు ఎదురుచూస్తున్న డిపెండెంట్ లకు నియామక పత్రాలు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి యాజమాన్యం ఇచ్చిన 150 మస్టర్లు చేయాలనే నిబంధన సర్క్యులర్లను వెంటనే ఉపసంహరించాలని, 16 మస్టర్ల కౌన్సిలింగ్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను త్వరలో పరిష్కరించని పక్షంలో గుర్తింపు కార్మిక సంఘంగా సమ్మె నోటీస్ ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ దాగం మల్లేష్, సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, మందమర్రి బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, బెల్లంపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి గౌడ్, పి బాణయ్య, టేకుమట్ల తిరుపతి, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, ఎగ్గేటి రాజేశ్వర్ రావు, ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, ప్రభాకర్ శర్మ, మినుగు లక్ష్మి నారాయణ, గొల్ల శ్రీనివాస్, మర్రి కుమార్, కలువల శ్రీనివాస్, యాదవ్, రాజేందర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మూర్ఛ వ్యాధితో యువకుడు మృతి

**జైపూర్ నవంబర్ 8 సూర్య మేజర్ న్యూస్**

మూర్ఛవ్యాధితో యువకుడు మృతి చెందిన ఘటన జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గంగిపల్లి గ్రామానికి చెందిన అంబల్ల రవీందర్ (36) పశువుల గడ్డి కోసం వెళ్లి మరణించినట్లుగా మృతుడి సోదరుడు నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి స్థానిక ఎస్సై శ్రీధర్ వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం మృతుడు రవీందర్ గత ఐదు సంవత్సరాల నుండి మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నాడని తెలిపారు. ఈనెల 6న పశువుల గడ్డి కోసం ఇంటి నుండి బయలుదేరి, ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతక సాగారని తెలిపారు. శనివారం ఉదయం స్థానిక గ్రామ శివారులోని గల బీడు భూమిలో శవమై కనుగొనబడినట్లు తెలిపారు. ఇంటి నుండి బయలుదేరిన రోజే మూర్ఛ వ్యాధి వచ్చి అక్కడికక్కడే చనిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీధర్ తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ కి సిఐ సన్మానం

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాపురావు బదిలీపై ఇంటెలిజెన్స్ విభాగానికి వెళ్తుండగా, టౌన్ సిఐ బాలాజీ వరప్రసాద్, ఎస్సైలు మరియు సిబ్బంది కలిసి ఆయనను శాలువా




కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ బాలాజీ వరప్రసాద్ బాపురావు సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో క్రమశిక్షణతో పని చేస్తూ ఉత్తమ విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**తలమడుగు నవంబర్ 8 సూర్య మేజర్ న్యూస్:**

రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని హాస్పిటల్ కి వచ్చిన రోగులకు పళ్ళు పులహారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హరీష్, నాయకులు గణేష్ రెడ్డి, రాజేశ్వర్, ప్రకాష్ రావు,వెంకన్న యాదవ్,రమేష్ రెడ్డి,ప్రతాప్, నారాయణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



సూర్య www.suryaa.com
ఆదివారం 09 నవంబర్ 2025

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### - ఇచ్చోడ ఎస్ ఐ

**ఇచ్చోడ నవంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇచ్చోడ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ ముగింపు కార్యక్రమము శనివారం ముగిసింది. ఇచ్చోడ మండలంలోని బోరిగామ, గాంధీనగర్ గ్రామాలలో లో జరుగుతున్న శీతాకాల శిబిరం ఏడు రోజు లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇచ్చోడ



పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం గపాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వ్యతిరేకత, సైబర్ నేరగాళ్ల గూర్చి జాగ్రత్తల గూర్చి వివరించారు. విద్యార్థుల సేవా కార్యక్రమాలను ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి శంకర్, ఎన్ స్ స్ జిల్లా కోఆర్డినేటర్ హింగోలి సత్యనారాయణ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రభాకర్ పాఠశాల హెడ్ మాస్టర్లు, గ్రామ మాజీ సర్పంచులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన మహోత్సవ

## వేడుకలను విజయవంతం చేయాలి

**సారంగాపూర్, నవంబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన మహోత్సవాలను విజయవంతం చేయాలని మండల గౌడ



సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈనెల 11 నుండి 13 వరకు శతాధిక ప్రతిష్టాపన ఆచార్యులు గురుమంచి చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టాపన వేడుకలు నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ప్రతిష్టాపన వేడుకలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికలను డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు, బిజెపి నాయకులు సత్యనారాయణ గౌడ్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమారెడ్డిలకు ఆహ్వాన పత్రికలను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం సభ్యులు రాజశేఖర్ గౌడ్,రమేష్ గౌడ్,చంద్రమోహన్ గౌడ్,శివ ప్రసాద్ గౌడ్ ,సాయినాథ్ గౌడ్, భూషణ్ గౌడ్,సాయికృష్ణ గౌడ్,పురుషోత్తం గౌడ్,లు పాల్గొన్నారు.

### ప్రాజెక్టులకు నిధులు

## కేటాయించాలని మంత్రికి ఎమ్మెల్యే వినతి

### సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన

### సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్నగర్, నవంబర్ 8, సూర్య మేజర్ న్యూస్:**

హైదరాబాద్లో శనివారం సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి యొక్క నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఈ సందర్భంగా వారికి పలు పెండింగ్ ప్రాజెక్టుల గురించి వివరించడం జరిగింది. జగన్నాథ్ పూర్ ప్రాజెక్టు పూర్తి, పీపీరావు ప్రాజెక్టు పునరుద్ధరణ, ఖర్జి పెద్ద చెరువు పునరుద్ధరణ మరియు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల నిర్వహణ పనుల కోసం నిధులు కేటాయించాలని మంత్రి ని కోరడం జరిగింది. అలాగే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు డిపిఆర్ పై చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన సాగునీటి శాఖ మంత్రి త్వరలో పెండింగ్ ప్రాజెక్టుల అంశం పై సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ ప్రభాకర్, డీఈలు భద్రయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

**రామకృష్ణాపూర్, నవంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించగా, అనంతరం సింగరేణి ఏరియా హాస్పిటల్లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్,







మహంకాళి శ్రీనివాస్, గోపు రాజం మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు నడిపిస్తున్నాయని అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి చెన్నూర్ ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్లు, డ్రైన్లు, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయించారని వివరించారు. గత దశాబ్దంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో క్యాతనపల్లి అభివృద్ధి బాగా నిర్లక్ష్యానికి గురైందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. వేడుకల ఏర్పాట్లలో యూత్ కాంగ్రెస్ నాయకులు రామ్ సాయి, బోనగిరి రవీందర్, మొకినపెల్లి రామకృష్ణ, గోపు రాజం కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ జంగం కళ, కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్, మెట్ట సుధాకర్, లాడెన్, నీలం శ్రీనివాస్ గౌడ్, మారేపల్లి రాజయ్య, గోపతి బానేష్, బత్తుల వేణు, కుర్మ సురేందర్, నక్క శ్రీను, కుదిరే రామస్వామి, సరేష్, బత్తుల శ్రీను, కనుకుట్ల కనకయ్య, మహిళా నాయకురాళ్లు శారదా, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ కు ఉయ్యాల, జారుడుబండ ప్రారంభించిన జిఎం

**శ్రీరాంపూర్, నవంబర్ 8, సూర్య మెజార్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఎస్ఆర్పి3, 3ఎ గని వనరుల పెంపుదల ప్రణాళిక కమ్యూనిటీ కింద ఓపెన్ జిమ్ లో భాగంగా కృష్ణ కాలనీలోని శాంతి స్టేడియంలో శనివారం చిల్డ్రన్స్ ఊయల, జారుడుబండ, సీ–సా ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, పరిసర ప్రాంతా ప్రజల సౌకర్యార్థం వారికి కావలసిన



అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని, అందులో భాగంగా పిల్లల ఆటలకు సంబంధించిన వాటిని ప్రారంభించు కోవడం సంతోషకరమైన విషయమని వీటిని కాలనీ పరిసర ప్రాంతాల ప్రజలు వారి పిల్లలు ఉపయోగించుకోవాలని సూచించారు. సంస్థ ఉద్యోగులు వారి పిల్లలకు, పరిసప్రాంత ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## సుదీర్ఘ సేవలు అందించిన అధికారికి ఘనంగా వీడ్కోలు సన్మానోత్సవం

**మందమర్రి, నవంబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో పర్సనల్ మేనేజర్ గా ఏరియాలో బాధ్యతాయుతంగా, అంకితభావంతో సుదీర్ఘ సేవలు అందించిన ఎస్. శ్యాంసుందర్ను జిఎం కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. మందమరి ఏరియాలో సుదీర్ఘ కాలంగా విశిష్ట సేవలు అందించి మరో దశ ప్రారంభించేందుకు బదిలీపై భూపాలపల్లికి వెళ్తున్న సందర్భంగా శనివారం జిఎం కార్యాలయంలో నిర్వహించిన సన్మానోత్సవ వేడుకలో ఏరియాలోని గనుల సంక్షేమ అధికారులు, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని డివై పిఎం లు, సీనియర్ పిఓ లు, పర్సనల్ ఓఎస్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది గౌరవ సూచకంగా ఆదరాభిమానాలతో ఆయనకు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగ పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్య మని అన్నారు. మనం చేసే పనిని బాధ్యతగా చేయాల ని సూచించారు. అనంత రం డివై పిఎం లు, సీనియర్ పిఓ లు, గనుల సంక్షేమ అధికారులు, పర్సనల్ ఓఎస్, డిపార్ట్మెంట్ సిబ్బంది మాట్లాడుతూ వారి సేవల మించినకృషి మా అందరికి ఆదర్శం అని, సుదీర్ఘ కాలంగా నిబద్ధతగా, సేవాభావంతో, నిస్వార్థంగా పనిచేసి అందరికి స్ఫూర్తి గొలిపారని, మందమరి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పర్సనల్ మేనేజర్గా ఆయన చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివై పిఎం





ఆసిఫ్, ఎస్ఆర్ పిఓ సందీప్, కార్తీక్, సత్యనారాయణ, శంకర్, వంశీ, భార్గవ్, జీస, మదర్ సాబ్, సందీప్, సంక్షేమ అధికారి రవళి, పర్సనల్ డిపార్ట్మెంట్ ఓఎస్ రాజలింగు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

### జాతీయ రహదారి పై పత్తి సోయా బిన్ లో

## తేమ శాతం పెంచాలని రైతుల ధర్నా

**నేరడిగొండ నవంబర్ 8 సూర్య మేజర్ న్యూస్**

రైతులు ఆరుగాల కష్టించి పండించిన పంటకు ప్రభుత్వం పత్తి రైతులపై12 తేమ శాతను 20 శాతం పెంచ లని రైతులు జాతీయ రహదారిపై ధర్నా చేస్తూ ఆందోళన దిగారు. పత్తి లో తేమ శాతన్ని 20 కి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సోయాబీన్ శాతాన్ని 8 ఎనిమిది నుండి 18 పెంచాలని నినాదాలతో ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనతో నిర్మల్ ఆదిలాబాద్ వెళ్లే రహదారులపై కిలోమీటర్ మేర వాహనాలు నిలిసి పోయాయి. పోలీసులు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమింప చేశారు. అనంతరం రైతులు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి ఆర్ ఐ నాగరావ్ కు పలు డిమాండ్ తో కూడిన వినతి పాత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాలో శ్రీకాంత్ రెడ్డి, దివాకర్ రెడ్డి, ప్రఫుల్ చంద్ర రెడ్డి, నల్ల లక్ష్మణ్, రావుట్ల సురేందర్, మౌలానా, వాంకిడి పోతరెడ్డి, మహేందర్ జాదవ్ నియోజక వర్గంలోని రైతులు ధర్నాలో పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com

ఆదివారం 09 నవంబర్ 2025

## హనుమాన్ నగర్‌లో సీసీ రోడ్డు
# పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**రామకృష్ణాపూర్, నవంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ 22వ వార్డు హనుమాన్ నగర్‌లో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు ఘనంగా ప్రారంభించారు. గత కొన్నేళ్లుగా రోడ్డు బీభత్సంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండడంతో కాలనీవాసులు మాజీ కౌన్సిలర్ ఎర్రబెల్లి ప్రేమలత రాజేష్ మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి సమస్యను తీసుకెళ్లడం జరిగింది, దీనిపై స్పందించిన



చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు మున్సిపల్ నిధులు కేటాయించారు. ఆ నిధులతో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. శనివారం రోడ్డు పనులను సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, మహంకాళి శ్రీనివాస్, కళ్యాణ్ లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. "హనుమాన్ నగర్‌లో పలు సమస్యలను గుర్తించి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. భవిష్యత్‌లో కూడా కాలనీ సమస్యలను మంత్రి వివేక్ దృష్టికి తీసుకువెళ్ళి త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి కుర్మా సురేందర్, యువ నాయకులు ఎర్రబెల్లి రాజేష్, కాలనీవాసులు బాషబోయిన రవి, పుల్లంశెట్టి శ్రావణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు
# గోదావరి లో పడి యువకుడి గల్లంతు

**జన్నారం, నవంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**

జన్నారం మండలం బాదంపల్లి గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఓ యువకుడు గోదావరి లో పడి గల్లంతైన సంఘటన జన్నారంలో కలకలం రేపింది. మండలం లోని పొనకల్ గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ (32) నానమ్మ సంవత్సరికం శుక్రవారం ఇంట్లో జరుపుకున్నారు. శనివారం ఉదయం కుటుంబ సభ్యులు గోదావరికి వెళ్లి స్నానమాచరించి ఇంటికి చేరుకున్నారు. కొద్దిసేపటికి గుండ లచ్చన్న రెండవ కుమారుడైన శ్రవణ్ కుమార్ స్నాన మాచరించడానికి బైక్ పై గోదావరి కి వెళ్ళాడు. గోదావరిలో స్నానం చేసి ఒడ్డుకు వచ్చిన శ్రవణ్ కుమార్ తన స్వంత ఫోన్లో ఫోటో తీయమని అప్పటికే అక్కడ ఉన్న ఒక వ్యక్తికి ఫోన్ ఇచ్చాడు. ఆ వ్యక్తి ఫోటో తీస్తుండగా బండపై గోదావరిలో పారుతున్న నీరు పక్కన ఉన్న బండపై నిల్చొని ఉన్న శ్రవణ్ ప్రమాదవశాత్తు వెనకాల జారీ పడడంతో నీటిలో కొట్టుకుపోయి గల్లంతయ్యాడు. అక్కడే ఉన్న మరో వ్యక్తి తనను కాపాడడానికి ఎంతో ప్రయత్నం చేసిన ఫలితం దక్కలేదు. సమాచారాన్ని తల్లిదండ్రులకు చేరవేయడంతో హుటాహుటినా గోదావరి ప్రాంతానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్లతో గోదావరిలో గాలించిన శ్రావణ్ కుమార్ దొరకలేదు. సంఘటనా స్థలాన్ని స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష అక్కడికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు. గుండ లచ్చన్నకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈ ముగ్గురిలో గల్లంతయిన శ్రవణ్ కుమార్ రెండవ వ్యక్తి. ఇప్పటికీ ఎవరికీ వివాహం కాలేదు.

## దీపాలతో శివలింగాన్ని తయారుచేసిన భక్తులు

**భైంసా రూరల్,నవంబర్ 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామంలోని ప్రసిద్ధ కొరడి గణపతి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులు దీపాలతో శివలింగాన్ని తయారుచేసి భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ప్రతి ఏడాది కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అంతేగాకుండా కార్తీక మాసంలోని ప్రతి సోమ,శనివారాల్లో పరమేశ్వరునికి ఉపవాస దీక్షలు కొనసాగిస్తున్నామని తెలిపారు.



# చిత్తశుద్ధితో కార్మిక సమస్యలు పరిష్కరించాలి: సీఐటీయూ నేత వెంకటస్వామి

**రామకృష్ణాపూర్, నవంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సిహెచ్‌పీ లోని శనివారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్. వెంకటస్వామి మాట్లాడుతూ.. సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం చిత్తశుద్ధితో ముందుకు రావాలని అన్నారు. ఈ నెలలో జరగనున్న డైరెక్టర్ (పా) వద్ద స్ట్రక్చర్ సమావేశంలో, ఇటీవల జారీ చేసిన 150/190 మస్టర్లు చేయని వారికి చార్జ్ షీట్లు, అలాగే 16/20 మస్టర్లు చేయని వారికి కౌన్సెలింగ్ విధానంపై జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గత సంవత్సరం నవంబరులో జరిగిన డైరెక్టర్ సమావేశంలో అంగీకరించిన క్యాడర్ స్కీముల కమిటీ నిర్ణయాన్ని ప్రకటించాలని, ప్రతినెల మెడికల్ బోర్డు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, కొత్త ట్రాన్స్‌ఫర్ పాలసీలో సవరణలు చేయాలని కోరారు. ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు



పూర్తవుతున్నా యాజమాన్యం ఇంకా మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. గుర్తింపు సంఘం యాజమాన్యానికి అనుకూలంగా ఉండి కార్మిక సమస్యలను పక్కనబెడితే, కార్మికులలో అసంతృప్తి పెరుగుతుందని హెచ్చరించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్వాటర్ లేని కార్మికులకు ఇప్పటివరకు ఇంటికిరాయి, 20 లక్షల వడ్డీ రహిత రుణం, యాక్టింగ్ ప్రమోషన్లు ఇవ్వలేదని, రిఫరల్ విధానం సరిగా అమలు కావడం లేదని, క్యాంటీన్‌లో నాణ్యమైన భోజనం అందుబాటులోకి తేవాలని ఆయన కోరారు. డిపెండెంట్ ఉద్యోగాలు ఆలస్యమవడం పట్ల కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "కార్మికులు ఎదురు చూస్తున్న హక్కులను ప్రభుత్వం, సంఘం కలిసి ఆపడం సరికాదు," అని వెంకటస్వామి అన్నారు. ఈ సందర్భంగా యూనియన్‌లో కొత్తగా చేరిన జోగేష్కు ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి కండువా కప్పి స్వాగతం పలికారు. కొత్తగా సిహెచ్పీ ఇన్‌చార్జిగా అయిందాల శ్రీనివాస్, పిట్ సెక్రటరీగా గుజ్జ సతీష్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, చింతం రుకుమయ్య, లింగాల రమేష్, సత్యనారాయణ, సయ్యద్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మైలారం గ్రామంలో మెగా రక్తదాన శిబిరం

**నెన్నెల నవంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని మైలారం గ్రామంలో శనివారం కాంగ్రెస్ నాయకుడు పోలవవేణి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



ఏర్పాటు చేశాడు ముందుగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు 25 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, నాయకుడు బొమ్మెన హరీష్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు కంపేల రాజా శేఖర్, గురునాధం మల్లా గౌడ్, సింగతి తిరుపతి, జనగాం తిరుపతి, గోలేటి సంధ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడిలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**వాంకిడి, నవంబర్ 8,సూర్య మేజర్ న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని వాంకిడి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొని కేక్



కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గురునులే నారాయణ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. సీఎం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.తరువాత మొక్కలు నాటే కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా, యువక కార్యకర్తలు, గ్రామ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగ ఛాంపియన్షిప్ కు ఎంపికైనా విద్యార్థులు

**తానూర్ మండలం నవంబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాతానూర్ డిస్కవరీ డ్రీమ్స్ విద్యార్థులు జె. ఆదిత్య, జె. రాంప్రసాద్ నవంబర్ 9 న జరిగే 12వ రాష్ట్రస్థాయి యోగ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2025కు ఎంపికయ్యారు. వీరి ప్రతిభను గుర్తించి, శనివారం ఎస్ఐ హన్మండ్లు అభినందించి, ప్రశంసా పత్రం, మెడల్ తో సన్మానించారు. ప్రిన్సిపాల్ వల్కోడ్ పెంటాజీ, కరెస్పాండెంట్ బయవాడ్ రాజు శుభాకాంక్షలు తెలియజేసారు.




## వ్యాయామ విద్యకు ప్రాధాన్యం పెంచాలి

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 8, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తునికి విజయసాగర్,రాష్ట్రంలో వ్యాయామ విద్యకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో శనివారం జరిగిన టీజీ పెటా జిల్లా సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. సత్తయ్య జిల్లా అధ్యక్షులుగా, భూమన్న ప్రధాన కార్యదర్శిగా, మచ్చేందర్ కోశాధికారిగా ఎన్నికయ్యారు






## ఆర్ఎంపీల సేవలు విస్మరించడం తగదు
### - భైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్

**కుబీర్, నవంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్సలను నిర్వహిస్తున్న ఆర్ఎంపీల సేవలను ప్రభుత్వం విస్మరించడం తగదని భైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్ అన్నారు, కుబీర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఆర్.ఎం.పి అసోసియేషన్ సమావేశంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సన్మానించిన సందర్భంగా మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో సూచించిన మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ఎంపి పి.ఎం.పి లకు శిక్షణను అందించి గుర్తింపుతో పాటు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో కుబీర్ మండల అధ్యక్షులు గంధం పోశెట్టి, భైంసా మండల అధ్యక్షులు కదం అర్జున్ పటేల్, మాజీ అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులు సుదర్శన్, కార్యదర్శి లక్ష్మణ్, దత్తు సింగ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

